క్లుప్తంగా

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



తలమడుగు: ఉపాధి పనులు పరిశీలిస్తున్న డీఆర్డీవో సాయన్న

తలమడుగు: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం పనులు చేపట్టాలన్నారు. ఏపీవో మేఘమాల, సిబ్బంది ప్రవీణ్, స్వామి తదితరులు ఉన్నారు.

ఇచ్చోడ: ఉపాధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. మంగళవారం గుండాలలో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఉన్నందున కూలీలు ఉదయం 6 గంటలకు పనులు ప్రారంభించి 10 లోపు పూర్తిచేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్నవారికి వంద రోజుల పని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏపీవో నరేందర్‌గౌడ్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ పల్లకి ఊరేగింపు



పల్లకి ఊరేగింపు ఇస్తున్న గ్రామస్తులు

తాంసి: మండలంలోని వడ్డాడి గ్రామంలో మంగళవారం హనుమాన్ పల్లకి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. స్వయంభూ లక్ష్మి నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం, అభిషేకం, హారతి, అర్చన పూజా కార్యక్రమాలు అనంతరం ఊరేగింపు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన హనుమాన్, నరసింహస్వామి పల్లకిని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. హనుమాన్ దీక్షాదారులు నృత్యం చేశారు. ఆలయకమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామపెద్దలు నర్సింగ్, శ్రీనివాస్, ప్రకాశ్, జ్ఞానేశ్వర్, గణపతి, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం



బాధితుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇచ్చోడ: అగ్నిప్రమాద బాధితులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గత రెండురోజుల క్రితం అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇంటిని మంగళవారం పరిశీలించారు. బాధితుడు లచ్చయ్యతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఘనంగా దత్త మందిరం వార్షికోత్సవం



పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: మండలంలోని కోకసమన్నూర్‌లో దత్త మందిర వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలశ పూజ నిర్వహించి అన్నదానం చేపట్టారు. మాజీ సర్పంచ్ బత్తుల గంగారాం, గ్రామస్తులు నరాల శ్రీనివాస్, జాదవ్ తుకారాం, కాండ్లి రమణయ్య, పట్ల సోమన్న పాల్గొన్నారు.

కార్మికులకు వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

బోథ్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం సీఎస్సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్మికుల కోసం ప్రతి ఏటా వైద్యపరీక్షలు నిర్వహిస్తామని జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఖాదర్, రషీద్ ఉన్నారు.

బడిబయట నుంచి గురుకులానికి..

- విద్యాబుద్ధులు నేర్పుతున్న యూఆర్ఎస్
- వనరులు లేనప్పటికీ సత్ఫలితాలు



యూఆర్ఎస్ విద్యార్థులకు డిక్షనరీలు అందజేస్తున్న డీఈవో (ఫైల్)

ఆదిలాబాద్‌టౌన్: నిరుపేదలుగా పుట్టి కడుపునిండా భోజనం తినలేని బాలురు కొందరు..విధి వక్రీకరించి తల్లిదండ్రులను కోల్పోయి చదువు కొనసాగించలేని స్థితిలో ఇంకొందరు.. తల్లిదండ్రుల గొడవలతో వారి అనురాగానికి, చదువుకు దూరమైన బాలురు మరికొందరు..అన్ని ఉండి చదువంటే భయంతో బడికి దూరంగా ఉన్న బడిబయట బాలురను అక్కున చేర్చుకుంటుంది జిల్లాకేంద్రంలోని యూఆర్ఎస్ పాఠశాల. విద్యాబుద్ధులు నేర్పుతూ వారిని గురుకులాల వైపు మళ్లిస్తున్నారు. పట్టణంలోని డీఈవో కార్యాలయం వెనుక భాగంలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయం) ఇందుకు నిలయంగా మారింది. 3 నుంచి 8వ తరగతి వరకు చదువుకునే బాలురకు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ సౌకర్యాలతో విద్యాబోధన జరుగుతోంది. మొదట విద్యార్థి స్థాయిని నిర్ధారించి, ప్రత్యేక శిక్షణ ద్వారా తరగతికి సంబంధించిన విద్యా సామర్థ్యాలు సాధించేలా తీర్చిదిద్దడం ఈ పాఠశాల ప్రత్యేకత. 100 సీట్లు ఉన్నా పాఠశాలలో బాలురకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. యూఆర్ఎస్ చెందిన 16 మంది విద్యార్థులు 2023–24 విద్యా సంవత్సరంలో తెలంగాణ గురుకులం, మోడల్ స్కూళ్లలో సీట్లు సాధించారు. ఈ విద్యా సంవత్సరం గురుకులం తొలివిడత ఫలితాల్లో నలుగురు విద్యార్థులు సీట్లు సాధించారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా భౌతిక వనరులు లేకున్నప్పటికీ ఉన్న వనరులతోనే చక్కటి ఫలితాలు సాధిస్తున్నారు.

చదువుకోలేని స్థితి నుంచి..

చదువుకోలేని స్థితి నుంచి ప్రస్తుతం విద్యాబుద్ధులు నేర్చుకుని రెగ్యులర్ విద్యార్థులతో పోటీపడి గురుకులాల్లో సీట్లు సాధించడం గమనార్హం. వారిలో శ్రీనివాస్, రవితేజ, కిరణ్‌లది బజార్‌హత్నూర్ మండలంలోని గిర్జాయి అనే మారుమూల గ్రామం. కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు. గ్రామానికి చేరాలంటే అడవిగుండా, వాగులు దాటి ప్రయాణించాలి. పిల్లలని పోషించి చదివించుకోలేని స్థితిలో వీరి తల్లిదండ్రులు. ఒకటో తరగతిలోనే యూఆర్ఎస్‌లో చేర్పించారు. ప్రత్యేక అధికారి చొరవచూపి కరోనా సమయంలోనూ గిర్జాయి గ్రామానికి వెళ్లి టీవీ ద్వారా పాఠాలు వినేలా ఏర్పాట్లు చేశారు. యూఆర్ఎస్‌లో నాలుగో తరగతి వరకు చదివిన ఈ ముగ్గురు ఒకే గురుకుల పాఠశాలలో తొలి విడతలోనే సీట్లు సాధించారు. ఈ ఏడాది 5వ తరగతి ప్రవేశం కోసం జరిగిన గురుకుల పరీక్ష తొలి విడత ఫలితాల్లో పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. టెంబి గ్రామానికి చెందిన లింగంపల్లి బ్రహ్మ, ఇంద్రవెల్లికి చెందిన యేచాలే అర్జున్, ఉట్నూర్ చెందిన టేకుల సీతారాం, సైద్‌పూర్ గ్రామానికి చెందిన ఆడే నరేశ్ ఎంపికయ్యారు.

అనాథలకు అండగా..

అనాథ పిల్లలకు యూఆర్ఎస్ పాఠశాల అండగా నిలుస్తోంది. యూఆర్ఎస్ ప్రత్యేక అధికారి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించి జిల్లాలోని మారుమూల గ్రామాలకు వెళ్లి చదువుకోలేని వారికి అండగా నిలుస్తున్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చదువు ద్వారా కలిగే ప్రయోజనాలు వివరిస్తున్నారు. వేసవి సెలవుల్లో సైతం ఏజెన్సీలోని మారుమూల గ్రామాల్లో చదువుకు దూరమవుతున్న వారిని యూఆర్ఎస్‌కు తీసుకొచ్చి చదువుతోపాటు వసతి కల్పిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పి 6వ తరగతి ప్రవేశం కోసం గురుకులాల్లో పరీక్షలు రాయించి వారిని ఎంపికయ్యేలా ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు.

బడియబట పిల్లల్ని గుర్తించి..



వేసవి సెలవుల్లో పాఠశాల సిబ్బందితో బృందాలుగా ఏర్పడి యూఆర్ఎస్‌లో చేర్పించేందుకు అర్హులైన బాలురులను గుర్తిస్తున్నాం. బడి బయట పిల్లల జాబితాలో ఆసక్తి ఉన్నవారికి ప్రవేశం కల్పిస్తున్నాం. నిరుపేద, అనాథ బాలురకు, బడిబయట పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఉంటుంది. పలు రకాల మాతృభాషలు మాట్లాడే బాలురు ఉన్నారు. వారిలో భయాన్ని తొలగించి బడి వాతావరణానికి అలవాటు చేస్తాం.

– కె.ప్రశాంత్‌రెడ్డి, ప్రత్యేక అధికారి, యూఆర్ఎస్, ఆదిలాబాద్

నిరుపేదలకు వరం..



నిరుపేద, బడిబయట, అనాథ బాలురకు యూఆర్ఎస్ వరంగా మారింది. జిల్లా నలుమూలల నుంచి ఈ పాఠశాలకు విద్యార్థులు చేరుతున్నారు. ఇక్కడ చదివిన పిల్లలు గురుకులాల్లో సీట్లు సాధిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువకులు సామాజిక బాధ్యతగా గుర్తించి అర్హులైన బాలురను ఇందులో చేర్పించాలి.

– టి.ప్రణీత, డీఈవో

వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



కల్యాణ తంతు జరిపిస్తున్న వేద పండితులు

తలమడుగు: మండలంలోని బరంపురం సమీపంలోని కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్వామివారి కల్యాణ తంతు జరిపించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు చేర్లపల్లి, సకినాపూర్, నందిగామ, అర్లి, తలమడుగు, దేవాపూర్ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర్‌రెడ్డి, మల్లేశ్, రంజిత్‌రెడ్డి, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులం నిర్వహణ ప్రారంభించాలి



మాట్లాడుతున్న హరీశ్‌రెడ్డి

బేల: బేలలో బీసీ గురుకులం భవనం అన్నిహంగులతో గత జనవరిలో సిద్ధమైందని, ఇక్కడే ఆ గురుకులం పాఠశాల నిర్వహణను వెంటనే ప్రారంభించాలని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కనెక్షన్ ఏర్పాటు చేయకపోవడంతో పాఠశాల నిర్వహణ ఇక్కడ ప్రారంభం కాలేదన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏబీవీపీ ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ ఓం ప్రకాశ్, నాయకులు మనోజ్‌రెడ్డి, కృష్ణ, రాజు, అనోజ్‌రెడ్డి, సాయి, అశోక్, వంశీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింధూర అర్చన



సింధూర అర్చన నిర్వహిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్: జిల్లాకేంద్రంలోని శ్రీమహాగణపతి ఆలయంలో సింధూర అర్చన ఉత్సవాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేదపండితులు కిశోర్‌శర్మ, ఓం ప్రకాశ్‌శర్మ మంత్రోచ్ఛరణల నడుమ హనుమాన్ ఉత్సవమూర్తిని కొలువుదీర్చి వేడుకను చేపట్టారు. హనుమాన్ దీక్షాపరులు హాజరయ్యారు. మహేశ్ గురుస్వామి, అడేల్లు గురుస్వామి, సంతోష్ గురుస్వామి, స్వాములు సౌరబ్, వికాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ: క్రీడాకారులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: ఆటలు ఆడడం ద్వారా శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో నేరడిగొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే స్నేహ సంబంధాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్‌రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

ఇచ్చోడ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. కొన్నేళ్లుగా ఇచ్చోడలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఇచ్చోడ మాజీ ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, గోల్డన్ లీఫ్ స్కూల్ కరస్పాండెంట్ రాథోడ్ అనిల్, నవేగావ్ మాజీ సర్పంచ్ పాండురంగ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



తాటిముంజలకు భలే గిరాకీ

వేసవిలో తాటిముంజలకు భలే గిరాకీ ఉంది. ఆదిలాబాద్ ప్రాంతంలో తాటిచెట్లు లేకపోవడంతో జన్నారం, లక్సెట్టిపేట, మంచిర్యాల తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. డజన్ రూ.120 ధర ఉండగా కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున జనాలు చేరుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌక్, వివేకానంద చౌక్, రాంనగర్ ప్రాంతాల్లో వ్యాపారులు వీటిని విక్రయిస్తున్నారు. - ఆదిలాబాద్‌టౌన్

ఎమ్మెల్యే పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్: మండలంలోని రఘునాథ్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన బంజారా దసరా పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. నేరడిగొండ ఎంపీపీ సజన్, నాయకులు నారాయణరెడ్డి, సుభాష్, సురేందర్, స్వామి, రమణగౌడ్, శ్రీధర్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఆదిలాబాద్: సామాజిక స్పృహతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని హిందూ వాహిని రాష్ట్ర అధ్యక్షుడు పతంగే ఆర్యన్ మహారాజ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్లో మంగళవారం టైగర్ గ్రూప్, కేడీఆర్ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానం వంటి సామాజికసేవా కార్యక్రమాలు చేపడుతుండడం హర్షనీయమన్నారు. టైగర్ గ్రూప్ అధ్యక్షుడు జాదవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రైల్వేస్టేషన్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్రావు మొఖాషి, కేడీఆర్ సైన్యం ప్రతినిధులు బుచ్చన్న, టైగర్ గ్రూప్ సభ్యులు ప్రశాంత్, మహేశ్, స్వప్న, విష్ణు, కుమార్, సాయి, విశాల్, భీమారావు, సుధీర్ ఉన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



బోథ్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బేల: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, బ్లాక్ అధ్యక్షుడు గుండవార్ సంజయ్, మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నాయకులు మినక సుధాంరెడ్డి, వాంఖడే వామన్, దౌటే అనిల్, మోబిన్ ఖురేషి, షేక్ హైమద్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్, మావల మండల అధ్యక్షుడు శేఖర్, సిరికొండ మండల అధ్యక్షుడు ఇమామ్ శేక్, నాగరాజు, అడెల్లు, మాధవ్, లింగంపల్లి చంద్రయ్య, ఇక్బాల్, దూట రాజేశ్వర్, ఆత్రం రాహుల్, దేవానందం, కలీం, అర్షద్, పరమేశ్వర్, యూసూఫ్, జుబ్బూర్, అబ్రార్ పాల్గొన్నారు.

బోథ్: దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు మహేందర్, షేక్ రజియా బేగం, నాయకులు చంటి, మెరుగు భోజన్న, షేక్ షాకీర్, రహీమొద్దీన్, అబూద్, శేఖర్, మహేశ్, నాసర్ అహ్మద్, మహమ్మద్, ఏఎంసీ డైరెక్టర్ అబ్రార్, అబ్దుల్, నాయకులు ఉన్నారు.



ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



బేలలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేయాలి



జామిడిలో పాఠశాల పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో మోహన్‌రెడ్డి

తాంసి: అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ఆయా పాఠశాలలో చేపడుతున్న పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో మోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని జామిడి, తాంసి, పాలోది గ్రామాల్లోని పాఠశాలల్లోని మరుగుదొడ్లు, తాగునీటి వసతి, కిచెన్‌షెడ్ల పనులను మంగళవారం పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేసేలా చూడాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అందర్‌బంద్ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని 19 మంది గర్భిణులకు వైద్యాధికారి నిఖిల్‌రాజ్ వైద్యపరీక్షలు చేశారు. పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. హెచ్ఈవో జ్ఞానేశ్వర్, స్టాఫ్‌నర్స్ ప్రవీణ, వైద్యసిబ్బంది ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఉన్నారు.


పరామర్శ

ఇచ్చోడ: బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి తల్లి గుండెపోటుతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నలు మంగళవారం ఇచ్చోడలోని కృష్ణారెడ్డి ఇంటికెళ్లి పరామర్శించారు. ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, నేరడిగొండ ఎంపీపీ సజన్‌లాల్, నాయకులు గాడ్గే సుభాష్, పాండురంగ్, మహేందర్‌రెడ్డి, సాబీర్ తదితరులు ఉన్నారు.

రేపు శ్రీనివాసుని కల్యాణోత్సవం

ఆదిలాబాద్: జిల్లాకేంద్రంలోని శ్రీ రమా సత్యనారాయణస్వామి ఆలయం (మంగమఠం)లో ఈనెల 23న స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఈవో వామన్‌రావు, ఆలయ ప్రధాన అర్చకుడు వైభవ్ దూబే శర్మ పేర్కొన్నారు. గురువారం ఉదయం 9.30 గంటలకు 108 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతం, 11.30 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం ఉంటుందని వివరించారు. తర్వాత మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీసీ నేతలు

బోథ్: రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపాదికన బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు చేపట్టాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ సుభాష్ చందర్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. నాయకులు మల్లెపూల సుభాష్, మేడిచెల్మ ప్రవీణ్, భీమ బుచ్చన్న, నవీన్, రమణ, మహేందర్, ద్యాగాల నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.